# బిఎస్ఎన్ఎల్‌ను కాపాడుకోవడం కేవలం బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు మాత్రమే సాధ్యం

***పుతుంబాక అశోకబాబు***
*డిప్యూటి జనరల్ సెక్రటరి, బిఎస్ఎన్ఎల్ఇయు*

1. **బిఎస్ఎన్ఎల్ ఆర్థిక పరిస్థితికి సంబంధించిన కొన్ని నిజాలు**

అ. 2009-10 సం॥నికి వచ్చిన నష్టం రూ. 1823 కోట్లు.

ఆ. నెలకు బిఎస్ఎన్ఎల్‌కు వచ్చే ఆదాయం కంటే అవుతున్న అదనపు ఖర్చు నెలకు రూ. 600 కోట్లు.

ఇ. 31.3.2010 నాటికి వున్న నగదు నిల్వలు రూ. 30,343 కోట్లు. అయితే ప్రస్తుతం కేవలం 1000 కోట్లు నగదు నిల్వలు మాత్రమే వున్నాయి. (3జి స్పెక్ట్రమ్ ఛార్జీలు మరియు బిడబ్ల్యుఏ స్పెక్ట్రమ్ ఛార్జీల ఫీజు కోసం 18500 కోట్లు ఖర్చు కాగా, నెలవారీ అదనపు ఖర్చుల కోసం మిగతా సొమ్ము ఖర్చు అయింది.)

ఈ. 2007-10 సం॥నికి నగదు నిల్వలపై 2472 కోట్లు వడ్డీ వచ్చింది. అయితే 2010-11 సం॥నికి నగదు నిల్వలు లేని కారణంగా ఎలాంటి వడ్డీ రాదు.

ఉ. సర్వీసులపై వచ్చే ఆదాయాలు క్రమంగా తగ్గు తున్నాయి. 2005-06 = 36,138 కోట్లు. 2006-07 = 34,616 కోట్లు, 2007-08 = 32,842 కోట్లు, 2008-09 = 30,169 కోట్లు, 2009-10 = 27,913 కోట్లు. అంటే సరాసరిన ప్రతి ఆర్థిక సంవత్సరానికి సరాసరిన 2000 కోట్లు ఆదాయం తగ్గుతోంది.

ఊ. జీతభత్యాల ఖర్చు పెరుగుతోంది. 2006-07 = 7309 కోట్లు, 2007-08 = 8809 కోట్లు, 2008- 09 = 10,331 కోట్లు (వేతన సవరణ అరియర్సు కాకుండా), 2009-10 = 10,555 కోట్లు.

2006-07 సం॥నికి ఆదాయంలో వేతనాల ఖర్చు 21% కాగా, 2009-10 సం॥నికి ఆదాయంలో వేతనాల ఖర్చు 38 శాతానికి పెరిగింది. సంవత్స రంలో వేతనాల ఖర్చు 10555-7309 = 3246 కోట్లు. అంటే ఒక్క సంవత్సరానికి 1082 కోట్లు పెరిగింది. అయితే ప్రైవేటు టెలికం కంపెనీలలో వేతనాల ఖర్చు 5% నుండి 7% మాత్రమే వుంది.

ఎ. గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ల నిర్వహణ పరిహారంగా ప్రతి సంవత్సరం బిఎస్ఎన్ఎల్‌కు ప్రభుత్వం చెల్లి స్తున్న 2000 కోట్లు 2011-12 సం॥ నుండి ఆగిపో తుంది.

ఏ. నగదు నిల్వలు లేని కారణంగా ఆపరేషనల్ ఖర్చుల కోసం బిఎస్ఎన్ఎల్ ఋణాలు చేయాల్సి వస్తోంది.

2. ఇదే రకమైన పరిస్థితులు కొనసాగితే రాబోయే కాలంలో ఏం జరుగుతుంది? ఒక వార్తాపత్రికలో వచ్చిన రిపోర్టు ప్రకారం 2010-11 సం॥నికి బిఎస్ ఎన్ఎల్‌కు 4000 కోట్లు, 2011-12 సం॥నికి 10,000 కోట్లు నష్టం వస్తుంది.

3. **ఈ పరిస్థితుల కారణంగా బిఎస్ఎన్ఎల్ నష్టాలలో నడిచే కంపెనీగా మారిందా?**

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏదైనా ఆర్థిక సంవత్సరానికి కంటే ముందు నాలుగు సంవత్సరాలలో వచ్చిన నష్టాలు అన్నీ కలుపుకొని ఆ సంస్థ నికర విలువలో 50% కన్నా ఎక్కువుంటే అప్పుడు ఆ సంస్థ సిక్ అయి నట్లు. బిఎస్ఎన్ఎల్ నికర నిలువ 86476 కోట్లు. 2009-10 సం॥నికి వచ్చిన నష్టం 1823 కోట్లు. కనుక ప్రస్తుతానికి వెంటనే బిఎస్ఎన్ఎల్‌ను నష్టాల్లో నడిచే కంపెనీగా ప్రకటించే అవకాశం లేదు. అయితే ఇదే పరిస్థితులు కొనసాగితే రాబోయే కొద్ది సంవత్సరాల తర్వాత బిఎస్ ఎన్ఎల్‌ను సిక్ కంపెనీగా ప్రకటించే అవకాశం వుంది. అంటే బిఎస్ఎన్ఎల్‌ను తిరిగి లాభాలలోకి తెచ్చి, 'సిక్ కంపెనీ'గా మారకుండా చూడటానికి మనకు మరికొన్ని సంవత్సరాలు అవకాశం వుంది.

4. **గతంలో ఏదైనా నష్టాలలో నడిచే కంపెనీలు లాభాలు సాధించే ప్రభుత్వరంగ సంస్థలుగా మార్పు చెందాయా? దీనికి అనేక ఉదాహరణలు చెప్పవచ్చు.**

అ) **విశాఖ ఉక్కు కర్మాగారం:** 8500 కోట్ల ఖర్చుతో విశాఖ ఉక్కు కర్మాగారం 1992లో ప్రారంభించ బడింది. ప్రారంభించబడిన మొదటి 6 సంవత్స రాల వరకు అంటే 1998 వరకు వచ్చిన మొత్తం నష్టాలు 3600 కోట్లకు చేరాయి. కర్మాగారపు నికర విలువ అయిన 6500 కోట్లలో మొత్తం నష్టాలు 50% పైగా వుండటంతో కంపెనీ సిక్ కర్మాగారం గా ప్రకటించారు. కేంద్ర

ప్రభుత్వం ఈ కంపెనీని అమ్మివేయాలని నిర్ణయించింది. అప్పటి ఉక్కు శాఖ మంత్రి బిజెపికి చెందిన అరుణ్ జైట్లీ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రభుత్వ అధీనంలో వుంటే ఎలాంటి ప్రయోజనం వుండదనీ, డిజిన్వెస్ట్‌మెంటు కమీషన్ 12వ రిపోర్టు ఇలాంటి సిఫార్సు చేసిందనీ ప్రకటించారు. పెట్టుబడులు అధికంగా పెట్టడం మూలంగా, సాంకేతిక అసౌకర్యాల వలన, కంపెనీ, ఆర్థిక బలహీనతల వల్ల స్వంతంగా విశాఖ ఉక్కు కర్మాగారం మార్కెట్ నుండి స్వంతంగా నిధులు సేకరించే స్థితిలో లేదనీ, ప్రభుత్వం కూడా నిధులు సమకూర్చడానికి సిద్ధంగా లేదనీ మంత్రి గారు ప్రకటించారు. ఈ కారణాల దృష్ట్యా విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించాలనీ, కార్మికుల భద్రతకు తగిన చర్యలు తీసుకోబడతాయనీ ఆయన ప్రకటించారు. ఈ చర్యలకు సి.ఐ.టి.యు. ఆధ్వర్యంలోని అన్ని కార్మిక సంఘాలూ తీవ్రంగా వ్యతిరేకించాయి. విశాఖ ప్రజలు కార్మిక సంఘాల పోరాటానికి మద్దతుగా నిలిచారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి ప్రైవేటీకరణ ప్రతిపాదనను విరమించు కొని కంపెనీ పునరుద్ధరణ కోసం ప్యాకేజిని ప్రకటిం చాల్సి వచ్చింది. కార్మిక సంఘాలన్నీ కలిసి కార్మి కుల పని విధానాన్ని మెరుగుపర్చుకునేలా ఉత్తే జితం చేసి, యాజమాన్యం కూడా తన విధానాలను మార్చుకునేలా చేయగలిగాయి. 1999-98లో సం॥ నికి ఒక కార్మికునికి సరాసరిన 161 టన్నులు వున్న ఉత్పా దకత 2000-01 చివరి మూడు నెలల కాలానికి 240 టన్నులకు పెరిగింది. దేశంలోని ఇతర ఉక్కు కర్మాగారాల ఉత్పాదకతతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు ఉండటం విశేషం. ఈ కారణాలన్నింటి దృష్ట్యా 2000-01 సంవత్సరం నుండి కంపెనీ లాభాల బాట పట్టింది. అక్టోబరు 2003 నాటికి అప్పులు తీర్చగలిగింది. జనవరి 2006 నాటికి గతంలో వచ్చిన నష్టాలను సైతం పూడ్చుకోగలి గింది. 2005 సం॥లో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని 'మినీరత్న' కంపెనీగా ఆ తరువాత 'నవరత్న' కంపెనీగా ప్రకటించబడింది. ఇప్పటికీ ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం పట్ల వివక్ష ప్రదర్శిస్తూనే వుంది. ప్రైవేటు రంగంలోని ఉక్కు కర్మాగారాలకు స్వంతంగా 'క్యాప్టివ్ గనుల'ను కల్గి ఉండటానికి అనుమతిస్తూ, విశాఖ ఉక్కు కర్మా గారానికి మాత్రం అలాంటి అనుమతి ఇవ్వటం లేదు. ఈ వివక్షకు వ్యతిరేకంగా సిఐటియు అక్కడ పోరాటాలు నిర్వహిస్తోంది.

ఆ) స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్): 1998-99 నుండి 2000-01దాకా వరుసగా మూడు సం॥లకు మొత్తం 4000 కోట్ల నష్టాలను 'సెయిల్' చవిచూసింది. 1997-98 నాటికి కంపెనీకి వున్న రిజర్వు మరియు సర్‌ప్లస్ 4359 కోట్లు. 2000-01 నాటికి 34 కోట్లకు దిగజారాయి. 1997-98 నాటికి 8400 కోట్లు వున్న కంపెనీ నికర విలువ, 2000-01 నాటికి 4365 కోట్లకు దిగజారింది. 2002-03 సంవత్సరం నుండి లాభాలు ఆర్జించడం ప్రారం భించిన సెయిల్ ప్రస్తుతం 'మహారత్న' కంపెనీగా వుంది.

ఇ) జనవరి 2010 నాటి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాదు వారి నివేదిక ప్రకారం ప్రభుత్వం నుండి 'సిక్ పరిశ్రమ'లుగా ప్రకటించబడిన 36 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో 14 కంపెనీలు తిరిగి ఆర్థికంగా పుంజుకొని లాభాల బాట పట్టాయి.

ఈ) 2005-06 నాటికి కేరళలో అప్పటి యుడిఎఫ్ హయాంలో మొత్తం 42 ప్రభుత్వరంగ సంస్థలలో కేవలం 12 మాత్రమే లాభాలు ఆర్జించేవి. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని యుడిఎఫ్ ప్రభుత్వం నష్టా లలో నడిచే 25 పిఎస్‌యులను మూసివేయాలని నిర్ణయించింది. సిపిఎం ఆధ్వర్యంలోని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీ కరణ విధానాన్ని రద్దుచేసి ఈ పిఎస్‌యులను పున రుజ్జీవింప చేయాలని నిర్ణయించింది. ఎల్‌డిఎఫ్ ప్రభుత్వ రాజకీయ సంకల్పం వల్ల, యూనియన్ సహకారంవల్ల 2006-07 నాటికి 24 పిఎస్‌యులు 2009-10 నాటికి 32 పిఎస్‌యులు లాభాల బాటలో నడిచాయి. వి.ఆర్.ఎస్. కానీ, ఉద్యోగుల తొలగింపు కాకుండానే ఈ పనిని సాధించగలిగారు. మరోపక్క ఇదే పిఎస్‌యులలో ఒక్క సంవత్సరం లో 719 అదనపు ఉద్యోగాలు ఇవ్వబడ్డాయి. ఈ మార్పుకి కారణాలను సిఐటియు సెక్రటరీ కా॥ దీపాంకర్ ముఖర్జీ తన వ్యాసంలో ఇలా విశ్లేషిం చారు.

"అవసరమైన సమయాలలో, సరియైన తీరులో మాత్రమే ప్రభుత్వ జోక్యం, సంబంధిత మంత్రి ఆధ్వర్యంలో నిరంతర పర్యవేక్షణ, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలలోని సౌకర్యాలను తగినంతగా వాడు కోవడం, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలలో వ్యూహా త్మక సహకారం లాంటి అంశాలను నిక్కచ్చిగా పాటించడం వల్లనే కేరళలోని పిఎస్‌యులు లాభాలబాట పట్టాయి. ఉదాహరణకు పరిశ్రమల శాఖ మంత్రి తన ఆధ్వర్యంలోని ప్రతి పిఎస్‌యు పనితీరుపై ప్రతి నెలా సమీక్షిస్తారు. ఈ పిఎస్‌యు లకు నిరంతరం సహకరించడానికిగానూ మంత్రిత్వ శాఖలో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసి పర్యవే క్షిస్తారు. ఈ సమీక్షలు విదేశీ కన్సల్టెంటుల ద్వారా కాకుండా అంతర్గత చర్చల ద్వారానే జరగటం విశేషం. కేరళ రాష్ట్రంలోని పిఎస్‌యుల పునరుత్తే

జానికి అన్ని ట్రేడ్ యూనియన్ల పాత్ర కీలకమైంది. ఉదాహరణకు 'యుఇఐ' కేసు తీసుకుంటే, పారి శ్రామిక విభాగమైన యుఇఐకి కేరళ రాష్ట్ర విద్యుత్ బోర్డుకు మధ్య యూనియన్లతో పాటు ఒప్పందం జరిగింది. ఇలా పిఎస్‌యుల మధ్య జరుగుతున్న పరస్పర సహకారం వల్ల ప్రజలకు ప్రజలకు మధ్య కుదిరే సహకారంగా భావించవచ్చు. ప్రజలకు, ప్రైవేటు వ్యక్తుల భాగస్వామ్యంలా కాకుండా పూర్తి గా ప్రజల సహకారంతో కూడిన అభివృద్ధిగా దీన్ని వర్ణించాలి.

ఉ) దీన్నిబట్టి ఏం తెలుస్తోందంటే నష్టాలలో నడిచే ప్రభుత్వరంగ సంస్థలను ప్రభుత్వ విధానాలపై చేసే పోరాటాల ద్వారా, పని విధానాన్ని మెరుగుపర్చు కోవడం ద్వారా, లాభాలబాట పట్టించవచ్చు. దీంతో పాటు కేరళ ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం మాదిరిగా పిఎస్‌యులను బలోపేతం చేయాలన్న బలమైన రాజకీయ సంకల్పం కూడా వుండాలి. అలాగే కేరళ లో జరిగిన ఈ పరిణామం ప్రభుత్వరంగ సంస్థల బలోపేతానికి విఆర్ఎస్ లాంటి పథకాలు అవ సరం లేదని అర్థమవుతోంది.

## 5. బిఎస్ఎన్ఎల్‌కు వస్తున్న నష్టాలను ఎలా మార్పు చేయాలి?

అ) సామాజిక బాధ్యతల నిర్వహణ ద్వారా బిఎస్ ఎన్ఎల్‌కు వస్తున్న నష్టాలను ప్రభుత్వం భరించా లన్న విధాన నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం పై ఒత్తిడి తేవాలి.

i) గ్రామీణ ప్రాంతంలోని లాండ్‌లైన్ల నిర్వహణ వల్ల బిఎస్ఎన్ఎల్‌కు ఎలాంటి లాభం లేదు. కేవలం సామాజిక బాధ్యతగా మాత్రమే ఈ సర్వీసు లను బిఎస్ఎన్ఎల్ నిర్వహిస్తోంది. 2008-09 సంllపు లెక్కల ప్రకారం గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ సేవల నిర్వహణ కోసం బిఎస్ఎన్ఎల్ 12681 కోట్లు ఖర్చు చేయగా ఆదాయం కేవలం 2744 కోట్లు. ఈ రకంగా గ్రామీణ ప్రాంత లాండ్ లైన్ సేవల నిర్వహణ వల్ల 2008-09 సంllనికి 9937 కోట్లు నష్టం వచ్చింది. ఒక్కో లాండ్‌లైన్ పై నెలకు సరాసరి ఖర్చు రూ. 702 కాగా ఆదాయం కేవలం రూ. 94 మాత్రమే. ప్రభుత్వం గతంలో బిఎస్ ఎన్ఎల్‌కు లైసెన్సు ఫీజు మరియు స్పెక్ట్రమ్ ఛార్జీ లను తిరిగి చెల్లించేది. అలాగే ప్రైవేటు టెలికం కంపెనీలు ఎడిసి ఛార్జీలు చెల్లించేవి.

ఈ రకంగా దాదాపు 6000 నుండి 8000 కోట్లు పరిహారం బిఎస్ఎన్ఎల్‌కు లభించేది. దీంతో లాండ్ లైన్ల నిర్వహణ వల్ల వచ్చే నష్టాలు కొంత మేరకు తగ్గేవి. ఉదాహరణకు 2004-05 సంllనికి బిఎస్ఎన్ఎల్‌కు ప్రైవేటు టెలికం కంపెనీలు ఎడిసి ఛార్జీల రూపేణా 5000 కోట్లు చెల్లించాయి. అలాగే ఇదే సంవత్సరంలో లైసెన్సు ఫీజు, స్పెక్ట్రమ్ ఛార్జీల చెల్లింపుల పరిహారం రూపంలో బిఎస్ఎన్ఎల్‌కు 2200 కోట్లు అదనపు ఆదాయం లభించింది. భారతదేశ టెలికం మార్కెట్‌ను ఆక్రమించాలని చూస్తున్న విదేశీ/స్వదేశీ బడా పెట్టుబడిదారుల ఒత్తిడికి లొంగి ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్ పై దాడిని తీవ్రం చేసింది. టెలికం సర్వీసుల రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను 49% నుండి 74 శాతానికి పెంచిన తర్వాత బిఎస్ఎన్ఎల్ పై ప్రభుత్వ దాడి మరింత ఎక్కువయింది. 1.4.2006 నుండి బిఎస్ ఎన్ఎల్‌కు చెల్లిస్తున్న లైసెన్సు ఫీజు స్పెక్ట్రమ్ ఛార్జీల చెల్లింపుని నిలిపివేశారు. ఎడిసి ఛార్జీల చెల్లింపుని 1.10.2008 నుండి పూర్తిగా ఆపివేశారు. గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ల నిర్వహణ నష్టాలకు పరిహారంగా ట్రాయ్ సిఫార్సుల ఆధారంగా 2008-09, 2009- 10, 2010-11 సంllలకు ఒక్కో సంవత్సరానికి ప్రభు త్వం చెల్లించే 2000 కోట్లు నిలిపి వేశారు. గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ల సేవల పరిహారంగా 8000 కోట్లు ప్రభుత్వం చెల్లించి వుంటే 2009-10 సంllనికి బిఎస్ ఎన్ఎల్‌కు 4000 కోట్లు లాభం వచ్చి వుండేది.

ఈ రకంగా బిఎస్ఎన్ఎల్‌కు వస్తున్న నష్టాలకు ప్రధాన కారణం సామాజిక బాధ్యతల నిర్వహణలో భాగంగా గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ సేవలకు గానూ ప్రభుత్వం చెల్లించాల్సిన పరిహారాన్ని విదేశీ, స్వదేశీ బడా పారిశ్రామికవేత్తల ఒత్తిడికి లొంగి నిలిపివేయడమే. గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ల నిర్వహణ ద్వారా సంవత్సరానికి 13000 కోట్ల నష్టం వస్తుందని బిఎస్ఎన్ఎల్ అంచనా వేయగా, దొంగ లెక్కలతో ట్రాయ్ 2008 సంllనికిగానూ ఈ నష్టా లను 2000 కోట్లుగా చూపింది.

ii) ప్రైవేటు టెలికం కంపెనీలు పరికరాలు కొను గోలు చేసేంత వేగంగా బిఎస్ఎన్ఎల్ పరికరాలు కొను గోలు చేయలేకపోతోంది. ప్రభుత్వరంగ సంస్థ అయిన కారణంగా టెండరు రూల్సు పాటించాల్సి రావడం మూలంగా పరికరాల కొనుగోలు వేగంగా చేయలేకపోతోంది. పెరిగిన పోటీ మూలంగా మార్కెట్ వాటాను పెంచుకోవాలంటేఅత్యంత ఆధునిక పరికరాలను సాధ్యమైనంత త్వరగా సమ కూర్చుకోవాల్సిన అవసరం వుంది. ప్రైవేటు టెలికం కంపెనీలు పరికరాల కొనుగోలులో తమ ఇష్టం వచ్చినట్లు కొనుగోలుచేసే స్వేచ్ఛ ఉండగా, బిఎస్ ఎన్ఎల్ మాత్రం పిఎస్‌యు అయిన కారణంగా పరికరాల కొనుగోలులో 30% ఐటిఐ సంస్థకు ఇవ్వాల్సి వస్తోంది. దీనివల్ల కూడా టెండరు ప్రక్రియ ఆలస్యం అవుతోంది.

iii) ఎయిర్‌టెల్ లాంటి ప్రైవేటు టెలికం కంపెనీలు పరికరాల తయారీ కంపెనీలైన ఎరిక్‌సన్, నోకియా, మోటరోలా, హుండాయ్‌లతో మేనేజ్డ్ కెపాసిటీ మోడల్ విధానాన్ని అమలుచేస్తున్నాయి. దీనివల్ల ఇన్‌స్టలేషన్, నిర్వహణ, నెట్‌వర్క్ ఆపరేషన్

లాంటి వన్నీ ఆయా టెలికం కంపెనీలే నిర్వహిస్తాయి. ఎయిర్‌టెల్ కేవలం మార్కెట్ మరియు బ్రాండ్ లను మాత్రమే చూస్తాయి. అంటే దేశభద్రతను పణంగా పెట్టి విదేశీ కంపెనీలు నెట్‌వర్క్ నిర్వహి స్తున్నాయి. దీన్ని దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈమధ్యన నెట్‌వర్క్ సర్వీసుల నిర్వహణను కేవలం భారతీయ కంపెనీలకే పరిమితం చేయా లని భావిస్తోంది. 20.3.2011 నాడు ఎకనమిక్స్ టైమ్స్‌లో ప్రచురితమైన ప్రధానమంత్రి ఆఫీసు అంతర్గత నోటు ప్రకారం టెలికం నెట్‌వర్క్‌ల మెయిటెనెన్స్ మరియు నిర్వహణను కేవలం భారతీయ కంపెనీలకే ఇవ్వాలని యోచిస్తోంది. అయితే విదేశీ టెలికం కంపెనీల ఒత్తిడికి లొంగిన ప్రభుత్వం దేశరక్షణను తాకట్టుపెట్టి విదేశీ టెలికం కంపెనీలు నెట్‌వర్క్ సర్వీసుల నిర్వహణ మెయిం టెనెన్స్ చేయడానికి అనుమతించింది. అయితే అత్యవసర పరిస్థితులలో బిఎస్ఎన్ఎల్ పైననే ప్రభుత్వం ఆధారపడాల్సి రావడం వల్ల మేనేజ్డ్ కెపాసిటీ మోడల్ విధానాన్ని బిఎస్ఎన్ఎల్‌కు అను మతించలేదు. దేశరక్షణను దృష్టిలో వుంచుకొని చైనా దేశపు పరికరాలను బిఎస్ఎన్ఎల్ సమకూర్చు కోకుండా అడ్డంకులు సృష్టించిన ప్రభుత్వం, ప్రైవేటు టెలికం కంపెనీలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా అనుమతులు ఇచ్చింది. ఈ అవకాశాన్ని వాడుకొని ప్రైవేటు టెలికం కంపెనీలు టెలికం మార్కెట్‌ను ఆక్రమించగలిగాయి. ఈ రకంగా దేశ రక్షణ అనే సామాజిక బాధ్యత నిర్వహించటం వల్ల బిఎస్ఎన్ఎల్ తన విస్తరణను ఆపుకొని మార్కెట్ వాటా కోల్పోయింది. ఇంతే కాకుండా ప్రభుత్వరంగ సంస్థగా బిఎస్ఎన్ఎల్ పరికరాల కొనుగోలు కోసం ప్రభుత్వరంగ సంస్థలలోని రూల్సు పాటించాల్సి రావడం మూలంగా ప్రైవేటు టెలికం కంపెనీలతో పోలిస్తే పరికరాల కొనుగోలులో మరింత ఆలస్యం జరుగుతోంది. కనుక దేశ రక్షణ బాధ్యత మూలం గా, పరికరాల కొనుగోలులో జరుగుతున్న ఆలస్యం వల్ల మార్కెట్ వాటాని బిఎస్ఎన్ఎల్ కోల్పోతోంది. కనుక ఈ సామాజిక బాధ్యత నిర్వహణకు జరిగిన నష్టానికి తగిన పరిహారాన్ని ప్రభుత్వం బిఎస్ ఎన్ఎల్‌కు చెల్లించాల్సి వుంది.

iv)3జి స్పెక్ట్రమ్ లైసెన్సుల వేలంలో ప్రైవేటు టెలికం కంపెనీలకు ఎన్నిక చేసుకున్న సర్కిళ్ళలో మాత్రమే వాణిజ్యం ఆధారంగా పాల్గొనే అవకాశం లభించగా బిఎస్ఎన్ఎల్ మాత్రం బలవంతంగా దేశవ్యాప్త లైసెన్సు కోసం 10186 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. వాణిజ్యపరంగా లాభదాయకమైన సర్కిళ్ళలోనే లైసెన్సు పొంది ఎయిర్‌టెల్ కేవలం 5731 కోట్లు చెల్లించింది. అలాగే బిడబ్ల్యుఎ స్పెక్ట్రమ్ లైసెన్సు కోసం కూడా బిఎస్ఎన్ఎల్ బల వంతంగా దేశవ్యాప్తంగా 8313 కోట్లు చెల్లించాల్సి వచ్చింది. రిలయన్స్, టాటా, లాంటి కంపెనీలు వాణిజ్య పరమైన సర్కిళ్ళను మాత్రమే తక్కువ మొత్తానికి పొందాయి. అంటే లాభదాయకం కాని సర్కిళ్ళను కూడా ఎక్కువ మొత్తం చెల్లించి బిఎస్ ఎన్ఎల్ పొందింది. ఇది సామాజిక బాధ్యతతో బిఎస్ఎన్ఎల్ చేసింది. అలాగే 1999 నాటి నూతన టెలికం విధానం ప్రకారం బిఎస్ఎన్ఎల్‌కు 3జి మరియు బిడబ్ల్యుఎ స్పెక్ట్రమ్ ఛార్జీల చెల్లింపు నుండి మినహాయింపు ఇవ్వాల్సి వుంది. ఈ మొత్తాన్ని బిఎస్ఎన్ఎల్‌కు తిరిగి చెల్లించాల్సి వుంది.

v) ఇదే రకంగా వైమాక్స్ గ్రామీణ ప్రాజెక్టు కోసం బిఎస్ఎన్ఎల్‌కు 710 కోట్లు చెల్లించగా, ఈ ప్రాజెక్టు అమలుకోసం ఎలాంటి లాభం లేకుండా లెక్క గట్టినా 2395 కోట్లు ఖర్చయింది.

vi) కనుక ఇక్కడ గుర్తించాల్సిన అవసరం ఏమి టంటే సామాజిక బాధ్యతల నిర్వహణ మూలంగా బిఎస్ఎన్ఎల్‌కు నిజంగా వస్తున్న నష్టాలను భరించడానికి ప్రభుత్వం తిరస్కరిస్తోంది. ఈ క్రింద పేర్కొన్న పనులను సామాజిక బాధ్యతగా బిఎస్ఎన్ఎల్ నష్టాలను భరిస్తూ నిర్వహిస్తోంది. ఈ పనుల నిర్వహణ వల్ల వస్తున్న నష్టాలకు తగిన పరిహారాన్ని ప్రభుత్వం చెల్లించాల్సి వుంది.

1) గ్రామీణ ప్రాంత లాండ్‌లైన్ల నిర్వహణ.

2) ప్రభుత్వరంగ సంస్థల టెండర్ విధానాలను పాటించడం మూలంగా జరుగుతున్న ఆలస్యాన్ని, దేశరక్షణ అవసరాల నిమిత్తం పరికరాల కొనుగోలు లో జరుగుతున్న ఆలస్యం వల్ల కలిగే నష్టం.

3) వాణిజ్యపరంగా లాభదాయకం కాని సర్కిళ్ళలో సైతం 3జి సర్వీసులను అందించాల్సి రావడం.

4) టెలికం అడ్వైజరీ కమిటీల నిర్వహణ మూలం గా జరిగే నష్టాలు. ఈ కమిటీలు కేవలం అధికార పార్టీ అవసరాల కొరకేగానీ కంపెనీకిగానీ, విని యోగదారునికి గానీ ఎలాంటి ఉపయోగం లేదు.

ఆ) 2జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో అక్రమంగా లైసెన్సులు పొందిన ప్రైవేటు టెలికం కంపెనీల లైసెన్సు రద్దు చేయాలి.

2జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో బయటికి వచ్చిన నిజాల వల్ల అనేక ప్రైవేటు టెలికం కంపెనీలు అక్రమంగా లైసెన్సులు పొంది మార్కెట్‌ని ఆక్ర మించాయి. ఈ కంపెనీల లైసెన్సులు రద్దు చేయాలి. లైసెన్సులు రద్దు అయిన తర్వాత ఈ సంస్థల వినియోగదారులందరూ బిఎస్ఎన్ఎల్‌కు మొబైల్ నెంబరు పోర్టబిలిటీ ద్వారా మారేలా చూడాలి.

ఇ) 2జి స్పెక్ట్రమ్ స్కామ్‌లో అక్రమ ఆస్తులు గడించిన ప్రైవేటు కంపెనీల నుండి ఆ మొత్తాలను వసూలు చేసి, 3జి మరియు బిడబ్ల్యుఎ లైసెన్సుల కోసం బిఎస్ఎన్ఎల్ చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించాలి.

ప్రైవేటు టెలికం కంపెనీలు 2జి స్పెక్ట్రమ్ స్కామ్‌లో 1,76,000 కోట్లు ఆర్జించాయి. ఈ మొత్తాలను సంబంధిత వ్యక్తుల నుండి వసూలు చేసి 3జి మరియు బిడబ్ల్యుఎ లైసెన్సుల కోసం బిఎస్ ఎన్ఎల్ చెల్లించిన మొత్తాలను తిరిగి చెల్లించాలి.

ఈ) పరికరాల కొనుగోలులో జరిగే ఆలస్యాన్ని నివా రించి తగిన విధానాన్ని రూపొందించాలి. పైన తెలియజేసిన వివరాల ప్రకారం, దేశరక్షణ దృష్ట్యా, పిఎస్‌యు విధానాల అమలు దృష్ట్యా పరికరాల కొనుగోలులో జరుగుతున్న ఆలస్యాన్ని తద్వారా జరుగుతున్న నష్టాలకు తగిన పరిహారాన్ని ప్రభు త్వం చెల్లించాలి. పరికరాల కొనుగోలు కోసం తగిన విధానాన్ని కూడా ప్రభుత్వం రూపొందించాలి. రాజకీయ జోక్యాన్ని ఈ విధానంలో నివారించాలి.

ఉ) బిఎస్ఎన్ఎల్‌ను లాభదాయకమైన సంస్థగా రూపొందించాలన్న ఆకాంక్ష బలంగా వున్న వ్యక్తిని బిఎస్ఎన్ఎల్ సిఎండిగా నియమించాలి. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్‌గా కూడా అలాంటి వ్యక్తులనే నియ మించాలి. ఐటిఎస్ అధికారుల విలీనం అంశాన్ని వెంటనే పరిష్కరించాలి.

ఊ) జాతీయ బ్రాడ్‌బ్యాండ్ విధానంలో భాగంగా ఆప్టి కల్ ఫైబర్ కేబుల్ నిర్మించే ప్రాజెక్టును ఎన్ఓఎఫ్ఎ లాంటి వారికి కాకుండా బిఎస్ఎన్ఎల్‌కు ఇవ్వాలి.

ఎ) సరియైన వాణిజ్య వ్యూహాలను, మార్కెటింగ్ విధానాలను మేనేజ్‌మెంట్ రూపొందించాలి.

ఏ) ఉద్యోగులు తమ పని విధానాన్ని మార్చుకొని బిఎస్ఎన్ఎల్ మార్కెట్‌ను పెంచడంలో ఒక సేల్స్ రిప్రజెంటేటివ్‌గా వ్యవహరించాలి. అలాగే విని యోగదారుల సమస్యల్ని పరిష్కరించడంలో మరింత చురుగ్గా వ్యవహరించాలి.

ఐ) దుర్వినియోగం అవుతున్న ఖర్చులన్నీ తగ్గించే ప్రయత్నం చేయాలి.

**అయితే ఈ పనులు ఎక్కడ ప్రారంభం కావాలి?**

బిఎస్ఎన్ఎల్‌ను లాభాలబాటలో నడపడానికి ముందుగా ఉద్యోగులు తమ పని విధానాన్ని మార్చుకొని, వినియోగదారునికి తృప్తికరమైన సేవలు అందించడానికి, బిఎస్ఎన్ఎల్ మార్కెట్ పెంచడానికి, అవసరమైన ఖర్చు తగ్గించడానికి మేనేజ్‌మెంట్ మీద ఒత్తిడి తేవడం, బిఎస్ఎన్ఎల్‌కు వ్యతిరేకంగా వున్న ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయడం వంటి అంశాలలో మరింత చురుగ్గా పాల్గొనాలి. ప్రభుత్వ విధానాలపై మరింత తీవ్రమైన పోరా టాన్ని రాబోయే కాలంలో మనం చేయాల్సి వుంటుంది. ఇందుకోసం ప్రజల మద్దత్తు కూడా సమకూర్చుకోవాల్సి వుంది. ప్రజలకు పై విషయాలన్నీ అర్థమయ్యే రీతిలో వివరించాల్సిన అవసరం వుంది. ప్రజలకు సంతృప్తికర మైన సేవలు అందించడం ద్వారానే బిఎస్ఎన్ఎల్‌ను రక్షించుకోగలం.